తేది : 31-12-2022

# పురపాలక సంఘ కార్యాలయం సిరిసిల్ల

## ప్రెస్ నోట్

తేది: **31-12-2022** ఈ రోజున ఉదయము 11.00 గంటలకు పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో శ్రీయుత గౌరవ చైర్ పర్సన్ గారి అధ్యక్షతన మొత్తం (24) అంశాలతో సాధారణ సమావేశం ఏర్పాటు చేయగా మొత్తం (24) అంశాలు ఆమోదించగా. ఇందులో ముఖ్యమైనవి.

1. రూ. **8.90** లక్షలతో స్వచ్ సర్వేక్షన్ 2023 కార్యక్రమములో భాగంగా పట్టణములో గల అన్ని పబ్లిక్ టాయిలెట్స్ లో దివ్యాంగుల కొరకు ప్రత్యేక టాయిలెట్స్ ఏర్పాటు చేయుటకు పరిపాలనపరమైన మంజూరి ఇవ్వడం జరిగినది.
2. స్వచ్ సర్వేక్షన్ 2023 కార్యక్రమములో భాగంగా సానిటేషన్ నిర్వహణ లిట్టార్ బిన్స్ కొనుగోలు, స్క్రీనర్స్ ఏర్పాటు మెష్ ఫెన్సింగ్ మొదలగు పనులు చేయుటకు గాను మరియు వివిధ కార్యక్రమాలు చేయుటకు గాను రూ. 23.50 **లక్షలకు** పరిపాలనపరమైన మంజూరి ఇవ్వడం జరిగినది.
3. రూ. 7.00 లక్షలతో మంచి నీటి పైపు లైన్ మరమత్తులకు మొదలగు వాటికి పరిపాలనపరమైన మంజూరి ఇవ్వడం జరిగినది.
4. పట్టణములో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ (PWM) (Amendment) రూల్స్ 2022 అనుసరించి డిసెంబర్ 31, 2022 నుండి 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్, పాలితిన్ క్యారీబ్యాగులు నిషేధం. ఎవరైననూ భద్రపరిచిన విక్రయించిన, కొనుగోలు చేసిన, వాడిన శిక్షార్హులు అగుదురు. రూ. **1000/- నుండి 25000/-** వరకు జరిమానా విధించబడును మరియు ఒకసారి వాడి పడేసే సింగల్ యూస్ ప్లాస్టిక్ (SUP)/పాలిథీన్ కవర్లతో పాటుగా ఇతర వస్తువులు వాడుట జూలై 1, 2022 నుండి పట్టణంలో నిషేధం అమలులో ఉన్నది. అతిక్రమించిన వారు శిక్షార్హులు అగుదురు. దీనికి గాను రూ. **1000/- నుండి 10000/-** వరకు జరిమానా విధించుటకు గాను పరిపాలనపరమైన ఆమోదం తెలుపడం జరిగినది.
5. పట్టణములో గల పాత బస్ స్టాండ్ ఏరియాలో (26 దుకాణములు), కూరగాయల మార్కెట్ లో (41 దుకాణములు) కొత్త బస్ స్టాండ్ ఏరియాలో (11 దుకాణములు) మరియు మిని స్టేడియంలో (5 దుకాణములు) మొత్తం (83) దుకాణములు ఎవరైన ఇట్టి దుకాణాలు అవరము వున్నా వారికి నేరుగా ప్రభుత్వ రెట్ల ప్రకారం అన్ని నిబంధనలతో కేటాయించుటకు పరిపాలనపరమైన ఆమోదం తెలుపడం జరిగినది.

ఇట్టి సమావేశంలో గౌరవ వైస్ -చేర్మెన్, గౌరవ వార్డు కౌన్సిలర్స్, కో-ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ కమీషనర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మేనేజర్, MAEs, SI మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పల్గోనినారు.

31/12/2022

కమిషనర్

పురపాలక సంఘం, సిరిసిల్ల.



Scanned with CamScanner